మార్కెట్‌లో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ప్రతిభ గుర్తింపునకే 'ఆడుదాం ఆంధ్ర'

- స్పెషల్ ఆఫీసర్ పిఎస్.ప్రద్యుమ్న విస్తృత పర్యటన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆడుదాం ఆంధ్రా ద్వారా యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి క్రీడలను ప్రోత్సహించడం జరుగుతోందని జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు , భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పిఎస్.ప్రద్యుమ్న పేర్కొన్నారు. శనివారం ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామంలో గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడల కార్యక్రమంలో రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పిఎస్.ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనతో కలిసి పాల్గొన్నారు. అనంతరం సోమయాజులుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్రికెట్ ఆడారు. పాణ్యం నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి బౌలింగ్ చేయగా ప్రిన్సిపల్ సెక్రటరీ బ్యాటింగ్ చేసి యువతలో స్ఫూర్తిని నింపారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలను ప్రదానం చేశారు. క్రికెట్ క్రీడల్లో మూడు టీమ్‌లు పాల్గొనగా కర్నూలు నగరానికి చెందిన టీమ్ మొదటి స్థానం, గడివేముల టీమ్ రెండవ స్థానం, పాణ్యం టీమ్ మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు విజయవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.. గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్‌తో పాటు ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.35 వేలు, రెండవ స్థానంలో నిలిచిన వారికి రూ.15 వేలు, మూడవ స్థానంలో నిలిచిన వారికి రూ.5 వేలు వారి ఖాతాల్లో జమ చేస్తామనిప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. అనంతరం సోమయాజులుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.. 2వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా..గుడ్డు, చిక్కీ అందుతోందా అని విద్యార్థులను ఆరా తీశారు. అందుతున్నాయని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. విద్యార్థుల హాజరు శాతం ఏ విధంగా ఉంది అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. బాగుందని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థుల వద్దకు వెళ్ళారు.స్మార్ట్ బోర్డు ద్వారా విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారని పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లను ఏ విధంగా ఉపయోగిస్తున్నారని ఆరా తీశారు. పాఠశాల చాలా బాగుందని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.నాడు-నేడు ద్వారా పనులు జరిగాయా అని వివరాలు తెలుసుకున్నారు. నాడు-నేడు ఫేజ్-1 పనులలో భాగంగా పెయింట్, ఇతరత్రా పనులు పూర్తయ్యాయని, ఫేజ్-2 పనులు ఇంకా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కి వివరించారు. జిల్లా కలెక్టర్ కూడా పిల్లలతో మాట్లాడారు. ట్యాబ్‌లో ప్రీ లోడెడ్ కంటెంట్ ఉంటుందని, విద్యార్థులు ఎప్పుడైనా చదువుకోవచ్చని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో విజయవంతంగా నిర్వహించుకున్నామని, ప్రస్తుతం నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల పోటీలో నిర్వహించుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే పాణ్యం నియోజకవర్గం, ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో నిర్వహించుకుంటున్నా మన్నారు. క్రికెట్ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ టీమ్‌లకు బహుమతులు ప్రదానం చేశామన్నారు. సోమయాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సిపిఒ హిమ ప్రభాకర్ రాజు, డిటిసి శ్రీధర్, డిఇఒ రంగారెడ్డి, ఎస్ఎస్ఎ పిఒ విజయ జ్యోతి కుమారి, సెట్కూర్ సిఇఒ రమణ పాల్గొన్నారు.

క్రీడాకారులతో ఉన్న ప్రద్యుమ్న

కార్మిక సమస్యలు పట్టని పాలకమండలి

- అసౌకర్యాల నిలయంగా కర్నూలు వ్యవసాయ మార్కెట్
- మార్కెట్ హమాలీ సంఘాలు, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో ఏళ్లు గడుస్తున్నా హమాలి కార్మికుల సమస్యలు తీర్చడం లేదని కమిషన్ల కక్కుర్తిలో దోచుకోవడం దాచుకోవడంలో ఉన్నంత శ్రద్ధ కార్మికుల సమస్యలు తీర్చడంలో ఉండాలని మార్కెట్ యార్డ్ హమాలి సంఘాల గౌరవాధ్యక్షులు టి.రాముడు అన్నారు. శనివారం మార్కెట్ హమాలి యూనియన్ నాయకుడు వెంకటేశ్వర్లు అధ్యక్షతన కోతకూలి, చాట కూలి, పట్టుబడి, లోడ్ ఆన్ లోడ్, తదితర కార్మికులతో దాదాపు 500 మంది తోమార్కెట్‌లో ర్యాలీ నిర్వహించి మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకష్ణ, శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి.నిర్మల, గౌరవాధ్యక్షులు టి.రాముడు హాజరయి మాట్లాడుతూ మార్కెట్ యార్డులో ఏళ్ళు గడుస్తున్నా కార్మికులకు యూనిఫామ్, గుర్తింపుగా ఐడి కార్డులు, మహిళలకు, పురుషులకు మరుగుదొడ్లు, తాగడానికి మంచి నీళ్ళు టాంకుల ఏర్పాటు చేయాలన్నారు. చనిపోయిన కార్మికులకు ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని, జంబో షెడ్డు నిర్మాణం, రోడ్లు వేయడం వల్ల విద్యుత్ స్తంభాల తీగలు కిందకు ఉండటం వల్ల లోడింగ్ హమాలీలు ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని ఈ డిమాండ్లతో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో కూడా పలుసార్లు ధర్నాలు ర్యాలీలు నిర్వహించిన మార్కెట్ కమిటీకి, పాలకమండలికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. దాదాపు 2 వేల మంది కార్మికులు ఉండే చోట మార్కెట్‌కు లక్షల ఆదాయాన్ని ఇస్తున్న కార్మికుల కనీస అవసరాలు తీర్చలేని కమిటీ ఉండటం దురదృష్టకరమాన్నారు. పాలకమండలి నిర్లక్ష్యం వీడి కార్మికుల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలన్నారు. గతేడాది ఎండ తీవ్రతకు, గుండెపోటుతో హమాలి కార్మికులు మరణిస్తే నేటికి కూడా ఇన్సూరెన్స్ అందకపోతే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. పాలకమండలి, మార్కెట్ అధికారులు తక్షణమే కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిస్కారం చేయాలని, లేని పక్షంలో ధర్నాలతో కాకుండా మార్కెట్ బంద్, ఆమరణ దీక్షలు కూడా చేస్తామని హెచ్చరించారు. మార్కెట్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి గోవిందుకు యూనియన్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాగు నీటి ట్యాంకులు నాలుగు చోట్ల పెట్టిస్తామని, మరుగుదొడ్లను నిధులు మంజూరు అయ్యాయని త్వరలో నిర్మాణం చేపడతామని, యూనిఫామ్, గుర్తింపు కార్డులు త్వరలో ఇస్తామని ,షెడ్డు నిర్మాణం వీలైనంత త్వరగా నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ డిమాండ్లను 2 నెలలోపు అమలు చేయకుంటే ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్.సాయిబాబా, నాయకులు కె.సుదాకరప్ప, కె.ప్రభాకర్, ఉశేన్‌వలి, హమాలి సంఘాల నాయకులు, నాగరాజు, వెంకటస్వామి, దస్తగిరి, చిన్నబడేసా, రామక్రిష్ణ, మనోహార్, వెంకటేశ్వర్లు, మిన్నల్లా, నాగన్న, క్రిష్ణ, పరమేష్, మహిళ హమాలీలు నారాయణమ్మ పాల్గొన్నారు.

టార్గెట్ల ఒత్తిడి భరించలేక

సుంకేశ్వరి పోస్ట్ మాస్టర్ మృతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎమ్మిగనూరు తపాల సబ్ డివిజన్ పరిధిలో సుంకేశ్వరి గ్రామంలో పోస్ట్ మాస్టర్‌గా మల్లికార్జున రెడ్డి విధులు నిర్వర్తించేవారు. గ్రామంలో పూర్తి స్థాయి లో సేవింగ్స్ అకౌంట్స్, రికరింగ్ డిపాజిట్లు, సుకన్య సమృద్ధిఖాతాలు సమృద్ధిగా ఉన్నాయి. వీటితో పాటు ఉత్తరాల బట్వాడా కూడా చేస్తున్నారు. పనికి మించిన భారంతో విధులు నిర్వహిస్తుంటే, ఇవి కాకుండా ప్రతి రోజు కొత్త అకౌంట్లు చేయాలని అధికారులు ఫోన్ కాల్స్ చేసేవారు. నెలకు 60 కొత్త అకౌంట్లు ఓపెన్ చేయాలని టార్గెట్ విధించేవారు. చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించే వారు. చేయకుంటే మీ జీతాలు నిలిపివేస్తామని, మీ జీతాలు నుంచి తీసుకొని మీ సెల్ఫ్ అకౌంట్లు (డమ్మీ) చేయాలని చెప్పేవారు. అసలే చాలి చాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న, కనికరం లేని అధికారులు ప్రతి రోజు ఫోన్‌కాల్స్‌తో వేదించేవారు. టార్గెట్లు వేధింపులు భరించలేక లోలోపల మదనపడి సుంకేశ్వరి గ్రామ తపాల ఉద్యోగి గుండె పోటుతో మరణించారు. ఆయన మృతికి తాపాల శాఖలో పని చేస్తున్న ఉన్నతాధికారులు కారణం అని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా టార్గెట్లు వేధింపులకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకొని మృతుని కుటుంబీకులకు న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులపై టార్గెట్లు వేధింపులు ఆపాలని, తపాల ఉద్యోగులు అంటున్నారు.

మల్లికార్జున రెడ్డి (ఫైల్)

పోరాట విజయం...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

అంగన్‌వాడీలు పోరాటంతో విజయం సాధించారు. 42 రోజుల సమ్మె తరువాత ప్రభుత్వం పలు డిమాండ్లకు అంగీకారం తెలిపింది. పలు రూపాల్లో అంగన్వాడీలు చేపట్టిన పోరాటం ఫలించింది. అంగన్వాడీలతో ప్రభుత్వం చర్చలు సఫలం అయ్యాయి. అంగన్వాడీలతో మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి చర్చలు పలు దఫాలుగా చర్చలు జరిపారు. నాలుగో దఫా చర్చలు సఫలం అయ్యాయి. మొత్తం 11 డిమాండ్లలో 10 డిమాండ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ఏడాది నుంచి అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు జీవిత బీమాను వర్తింపు చేస్తోంది. ప్రమాద బీమాగా రూ 2 లక్షలు వర్తింపజేయనున్నారు. అద్దె భవనాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లకు రూ.66.54 కోట్ల నిధులను మంజూరు చేయనున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతకోసం అవసరమైన చీపురులు, బకెట్లు, మగ్గులు, ఫినాయిల్, సబ్బులు, స్టేషనరీ లాంటి అవసరాలను తీర్చడానికి 55,607 సొంత భవనాల నిర్వహణ అనగా గోడల పెయింటింగ్‌లు, చిన్నపాటి మరమ్మతుల కింద 21206 అంగన్వాడి సెంటర్లకు ఒకొక్క కేంద్రానికి రూ.3వేల చొప్పున రూ.6.36 కోట్ల నిధులు విడుదలకు ప్రభుత్వం అంగీకరించింది. అంగన్వాడీ సహాయకులను అంగన్‌వాడీ కార్యకర్తలుగా నియమించేందుకు వయోపరిమితిని 45 సంవత్సరాల నుండి 50 సంవత్సరములకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆంగన్‌వాడీ వర్కర్లకు నెలకు ఒకసారి, అంగన్‌వాడీ హెల్పర్లకు రెండు నెలలకు ఒకసారి టిఎ, డిఎ క్లెయిమ్ చేసుకునేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్‌వాడీ వర్కర్లు మరియు హెల్పర్ల కొనసాగింపుకు గరిష్ఠ వయో పరిమితిని 62 ఏళ్లుగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 62 ఏళ్లు నిండిన అంగన్‌వాడీ వర్కర్ల కు రూ.1లక్ష, హెల్పర్‌లకు రూ.40 వేలు సర్వీస్ ముగింపు ప్రయోజనాలను అందించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇలా పది డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.

మహిళా ఓటర్లే అధికం : రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటర్ల జాబితాలో జిల్లాలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం 20,14,794 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన తుది ఓటర్ల జాబితాలో ప్రకటించారు. ఇందులో పురుష ఓటర్లు దాదాపు 9,94,885 మంది ఉండగా మహిళా ఓటర్లు 10,19,597 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధికంగా పాణ్యం నియోజకవర్గంలో 1,57,113 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా మంత్రాలయం నియోజకవర్గంలో 1,00,732 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో దాదాపు 94,908 మంది బోగస్ ఓటర్లను గుర్తించి వాటిని తొలగించినట్లు తుది ఓటర్ల జాబితాలో వెల్లడించారు.

అవీ..ఇవీ..అన్నీ..

లెనిన్ శత జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. లెనిన్‌కు ఘన నివాళులు అర్పించారు. సిపిఎం ఆధ్వర్యంలోనూ లెనిన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కెఇ కృష్ణమూర్తి, అఖిల ప్రియ

నేడు పత్తికొండకు చంద్రబాబు

- ఏర్పాట్లను పరిశీలించిన కెఇ.కృష్ణమూర్తి

ప్రజాశక్తి-పత్తికొండ

నేడు పత్తికొండలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేద్దామని మాజీ డిప్యూటీ సిఎం కెఇ. కృష్ణమూర్తి అన్నారు. శనివారం పత్తికొండలో రా కదిలి రా బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కెఇ.కష్ణమూర్తి మాట్లాడుతూ ఆదివారం పత్తికొండలో చంద్రబాబు నాయుడు రా కదలిరా కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలోని అరాచక పాలన కొనసాగుతుందని, ప్రజలను చైతన్యవంతం చేయడానికి వస్తున్నాడని అన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి టిడిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెఇ. ప్రభాకర్ , మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, కెఇ. శాంబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజశేఖర్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐలు రాష్ట్ర అధ్యక్షునిగా కెంగార కుమార్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జాతీయ స్థాయిలో న్యాయ వ్యవస్థ పరిరక్షణ, న్యాయవాదుల సమస్యలు పై పనిచేసే ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర అధ్యక్షులుగా కెంగార కుమార్ ఎన్నికయ్యారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో శనివారం జరిగిన ఐలు రాష్ట్ర కమిటీ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్ర కోశాధికారి గా ఉన్న కెంగార కుమార్‌ను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఐలు రాష్ట్ర అధ్యక్షలు సుంకర రాజేంద్రప్రసాద్ ను ఐలు జాతీయ వర్కింగ్ అధ్యక్షులుగా కలకత్తా నగరంలో జరిగిన జాతీయ మహాసభ ఎన్నుకోవడంతో రాష్ట్ర అధ్యక్షుడికి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి కెంగార కుమార్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా, రాష్ట్ర కోశాధికారిగా విజయవాడకు చెందిన రమేష్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ఐలు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

29న కలెక్టరేట్‌లో స్పందన

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్ : ఈనెల 29న సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దోమల నివారణకు మున్సిపల్ సిబ్బంది చేపట్టిన పనులను పరిశీలిస్తున్న హాఫీజ్‌ఖాన్

దోమల వృద్ధి నివారణకు చర్యలు : హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నగరంలో ఫాగింగ్ కార్యక్రమం ద్వారా దోమల నివారణ చర్యలను విస్తృతంగా చేపట్టామని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్ అన్నారు. 13వ వార్డు బంగారు పేటలో దోమల నివారణకోసం మున్సిపాలిటీ వాళ్లు చేస్తున్న పనులను ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ విజయలక్ష్మి, స్థానిక వార్డ్ నాయకులు కృష్ణ, లక్ష్మణ్, తిమ్మన్న, మైకల్, కిషోర్, అరుణ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్లపై వెలగని లైట్లు

అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నుండి గుత్తి వెళ్లే జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై ఎప్పుడూ 50శాతం పైగా లైట్లు వెలగక సైకిల్ మోటార్లు, ఆటోల వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టోల్ రుసుములు పెంచుకోవడం... వాహనదారుల నుండి వసూలు చేసుకోవడం పై ఉన్న శ్రద్ధ రోడ్డు నిర్వహణపై సంబంధిత కాంట్రాక్టర్‌కు లేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, నగరనాయకులు ఎ.వెంకటేశ్వర్లు విమర్శించారు. శుక్రవారం రాత్రి కర్నూలు నుండి రింగ్ రోడ్డు వరకు పర్యటించారు. వారు మాట్లాడుతూ రాత్రి సమయాల్లో భారీ వాహనాల లైట్ల ఫోకసింగు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. జాతీయ రహదారి నిర్వహణ తల్లి లేని బిడ్డలా తయారైందన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి జాతీయ రహదారుల నిర్వహణ మెరుగుపరచాల్సిన కేంద్ర ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి స్పందించడం మానుకున్నారని విమర్శించారు. పార్లమెంటు సభ్యులు మీరైనా స్పందించి జాతీయ రహదారుల నిర్వహణ అధికారులపై ఒత్తిడి తెచ్చి రోడ్డు మధ్యలో రోడ్డుకి ఇరువైపులా లైట్లు వెలిగేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న అంజిబాబు

జిఒ నంబర్ 12 అమలు చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జిఒ నంబర్ 12 ను వెంటనే అమలు చేసి మునిసిపల్ కార్మికులకు సంక్రాంతి కానుక రూ.1000 ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి. అంజి బాబు డిమాండ్ చేశారు. శనివారం కార్మిక కర్షక భవన్‌లో సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి అబ్దుల్ దేశాయి అధ్యక్ష తన క్లాప్ డ్రైవర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ సమ్మె సందర్భంగా ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను వెంటనే జిఒలను విడుదల చేయ్యాలని కొరారు. రూ.21 వేల జీతం, రూ.24500 డ్రైవర్స్ వేతనంకు సంబందిచిన జిఒలను , రిటైర్మెంట్ సందర్భంగా ఇవ్వవలసిన రూ.75 వేల రూపాయలకు సంభందించిన జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్కర్గా పనిచేస్తూ మరణిస్తే ఎక్స్ గ్రేసియా రూ.2లక్షల నుండి రూ.5లక్షల వరకు పెంచారని, డ్యూటీలో మరణిస్తే రూ.30లక్ష లు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని వీటికి సంబంధించిన జిఒలను విడుదల చేయాలని కోరారు. క్లాప్ డ్రైవర్స్‌కు సంబందించి స్వచ్ఛ సర్వెక్షన్ ఎం. డి , కాంట్రాక్టర్లతో చర్చించి చట్టబద్ధమైన వేతనాలు అమలుకు చర్యలు తీసకుంటున్నామన్నారు. దానికి సంబంధించిన ప్రాసెస్ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్, న్యూ సిటీ అద్యక్షులు నరసింహులు, నగరనాయకులు కుమార్, రాజేష్, షఫీ, శ్రీను ,అశోక్, మద్దిలేటి ,సుధాకర్ పాల్గొన్నారు.

సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకం

ఎపిడబ్ల్యుజెఎఫ్ -2024 డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : సమాజం మార్పు చెందాలంటే ప్రధాన పాత్ర జర్నలిజానిదేనని ప్రస్తుతం జర్నలిస్టులను బాధిస్తున్న సమస్యలపై తమ వంతు అహర్నిశలు కృషి చేస్తామని ఎపిడబ్ల్యుజెఎఫ్ - 2024 డైరీ ఆవిష్కరణలో వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గ కమిటీ కార్యదర్శి నీలం సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎపిడబ్ల్యుజెఎఫ్ కల్లూరు మండల కమిటీ ఉపాధ్యక్షులు నాగేంద్రుడు కోశాధికారి శ్రీనివాసులు, నాయకులు మల్లికార్జున అధ్యక్షతన ఎపిడబ్ల్యుజెఎఫ్-2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం కల్లూరు ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించారు. కల్లూరు తహసీల్దార్ టివి.రమేష్ బాబు, కల్లూరు విద్యాశాఖాధికారి శ్రీనివాసులు, ఎంపిడిఒ కార్యాలయం ఎఒ చంద్రశేఖర్‌రెడ్డి, సామాజిక వేత్త రాంపుల్లయ్య యాదవ్, భారత చైతన్య యువజన పార్టీ నాయకులు వరుణ్ కుమార్ యాదవ్, ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్న రామాంజనేయులు, పాణ్యం నియోజకవర్గం కార్యదర్శి నీలం సత్యనారాయణ, కల్లూరు ఫొటో వీడియో గ్రాఫర్స్‌అసోసియేషన్ అధ్యక్షులు ఎస్‌కె.బాషా హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. వారు విధుల్లో ఎన్నో ఆటంకాలు అదిగమిస్తూ ముందుకెలుతున్నారని అలాంటి వారి పట్ల రాజకీయ నాయకులు చిత్తశుద్ధితో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి వేతనాలు లేకున్నప్పటికి సమాజం కోసం తమ సమయం కేటాయించి పనిచేయడం అభినందనీయమని కొనియాడారు. అతిథులను శాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు. కల్లూరు మండలం ఫెడరేషన్ సహాయ కార్యదర్శులు మధు, సంధ్యాప్రసాద్, నాయకులు నజీర్, వై.వెంకటేశ్వర రెడ్డి, జేమ్స్, ఆనంద్ రెడ్డి, ఎస్.వెంకట నాయక్, వెంకటేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

కుటుంబాలు కలిసి ఉంటేనే జీవితం

దిశ డిఎస్‌పి సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

మాట్లాడుతున్న దిశ డిఎస్‌పి సుధాకర్ రెడ్డి

కుటుంబాలు కలిసి ఉంటేనే చక్కటి జీవితాన్ని ఆనందిస్తారని కర్నూల్ దిశా డిఎస్‌పి ఐ.సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు కర్నూలు దిశా మహిళా పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలతో, కారణాలతో పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల కుటుంబాలను కలిపేలా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు కౌన్సెలింగ్ చేయాలన్నారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా కుటుంబాలకు చక్కటి కౌన్సెలింగ్ చేసి జంటలను కలపాలన్నారు. కలిసి ఉంటేనే కుటుంబాలు బాగుంటాయని పిల్లలను అనాధలు చేయకూడదని జంటలకు తెలిపారు. చిన్నపాటి కారణాలతో విడిపోకూడదని సర్దుకుపోతేనే జీవితం అని 8 జంటలకు రాజీ చేసి కౌన్సిలింగ్ నిర్వహించారు. కుటుంబ కలహాలు, ఇతర కారణాలతో పోలీసుస్టేషన్‌కు వచ్చే వారిని ఫ్యామిలి కౌన్సిలింగ్ చేస్తున్నామన్నారు. దిశా మహిళా పోలీస్ స్టేషన్ సిఐ లక్ష్మయ్య, డబ్ల్యుఎస్ఐ విటి.ఆశలత, హెడ్ కానిస్టేబుల్ రామరాజు, పిసి నజీర్, డబ్ల్యుపిసిస్ రమాబాయి, పుల్లమ్మ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే నాధుడే లేడు

దోమలపై దండయాత్రలో పాల్గొన్న టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



విపరీతమైన దోమల ద్వారా కర్నూలు ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి.భరత్ అన్నారు. శనివారం నగరంలోని 11వ వార్డులో స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన దోమలపై దండయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ఆల్‌అవుట్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నగరంలో ఎటు చూసినా దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని చెప్పారు. ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం.. శానిటేషన్ పనులు చేసి, దోమలను తరిమికొట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. తమ ఫ్యాక్టరీ నుండి హైపో ద్రావణం ఉచితంగా ఇస్తామని చెప్పినా మున్సిపల్ అధికారులు తీసుకునేందుకు స్పందించలేదని చెప్పారు. రాజకీయ ఒత్తిళ్లతోనే అధికారులు స్పందించలేదని అర్థమవుతుందన్నారు. కర్నూల్లోని నాయకులు ప్రజలకు మంచి చేయరని.. చేసే వాళ్లను ప్రోత్సహించరని చెప్పారు. అందుకే తానే స్వయంగా ఆదివారం నుండి మౌర్య ఇన్‌లో ప్రజలకు ఉచితంగా హైపో అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. టిడిపి తీసుకొచ్చిన సూపర్ 6 పథకాల వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు.

దశాబ్దాల రోడ్డు కల సాకారం

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

దశాబ్దాల కల సాకారమైందని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. శనివారం మాలపల్లి వయా పల్లెపాడు, కోసిగి రోడ్డు పనులను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత కొన్ని ఏళ్లుగా అధ్వానంగా ఉన్న ఈ రోడ్డు కల సాకారమైందని తెలిపారు. దాదాపు రూ.4 కోట్లతో 9 కిలోమీటర్ల మేర పనులను బిటిఆర్ కన్‌స్ట్రక్షన్ వారు నెల రోజుల వ్యవధిలో పూర్తి చేస్తారని తెలిపారు. అలాగే బెళగల్, కోసిగి రోడ్డు ప్యాచ్ వర్కు, జుమ్మలదిన్నె నుంచి ఉరుకుంద రోడ్డు రూ.3.40 కోట్లతో ఎస్‌ఆర్ ఇడిపియా వారు ఇప్పటికే పనులు ప్రారంభించినట్లు చెప్పారు. వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడి, రోడ్డు భవనాల శాఖ డిఇ నాగరాజు, ఎఇ విజయ నరేష్, ఎంపిపి ఈరన్న, మహంతేష్ స్వామి, షౌఖత్ అలీ, బుళ్లి నరసింహులు, బసిరెడ్డి, దొడ్డి నర్సన్న, లంకారెడ్డి, రహీం, వీరన్న గౌడ్, మల్లికార్జున గౌడ్, ఉరుకుందప్ప, నర్సయ్య, కృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ జనార్ధన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడం సంతోషకరం...

- నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం

- ఎంపిపి కుటుంబ సభ్యులను కలిసిన బుట్టా రేణుక

ప్రజాశక్తి - గోనెగండ్ల

వైసిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు రావడం సంతోషంగా ఉందని కర్నూలు మాజీ ఎంపీ, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త బుట్టా రేణుక తెలిపారు. శనివారం గోనెగండ్లలో ఎంపిపి టి.నసురుద్దీన్ స్వగృహానికి ఆమె భర్త నీలకంఠ, కుమారునితో పాటు వెళ్లి కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటిసారిగా గోనెగండ్లకు వచ్చిన బుట్టా రేణుకకు ఎంపిపి కుమారుడు, వైసిపి మండల యూత్ అధ్యక్షులు టి.బందే నవాజ్, కోడలు ఎంపిటిసి-1 రజియా సుల్తానా, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గతంలో ఎంపీగా కంటే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుతం నియోజకవర్గ ప్రజల ముందుకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అభిమానంతో తనకు ఘన స్వాగతం పలకడం చూస్తుంటే తనకు ఇప్పుడే ఎమ్మెల్యేగా గెలిచినంత ఆనందంగా ఉందని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు సహకరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కాంట్రాక్టర్ వీరేష్, నాయకులు గోవిందు, చికెన్ రాజా, కటికే బాబు వలీ, పూజారి కౌలుట్లయ్య, కె.పద్మనాభం, బగిలి రఫీ, ఉస్మాన్ పాల్గొన్నారు.

ఎంపిపి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బుట్టా రేణుక

గుమ్మనూరు బిత్తర చూపులు..!

- అధిష్టానంపై అసంతృప్తితో చేజారిన ఎంపీ టికెట్

- టిడిపిలో 'నో ఛాన్స్'

- ప్రత్యామ్నాయంగా మిగిలింది కాంగ్రెస్...

ప్రజాశక్తి-ఆలూరు

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు ఎంపీ టికెట్ నిరాకరిస్తూ వైసిపి అధిష్టానం తీసుకున్న నిర్ణయం రెంటికి చెడిన రేవడిగా తయారయింది. వైసిపి అధిష్టానం నిర్ణయంపై కొన్ని రోజులుగా మనస్తాపంతో పార్టీకి దూరంగా ఉన్న మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు ఝలక్ ఇచ్చింది. ఎంపీ టికెట్‌ను కర్నూలు మేయర్ బివై.రామయ్యకు కేటాయించింది. వైసిపిలో ప్రస్తుతం రెండు సీట్లు భర్తీ కావడంతో మొండి చేయి తప్పడం లేదు. అజ్ఞాతంలో ఉన్న మంత్రి గుమ్మనూరు జయరామ్ టిడిపిలో సీటు కోసం ప్రయత్నించినా విఫలమైనట్లు తెలిసింది. గుమ్మనూరు జయరామ్ గ్రాఫ్ తగ్గడంతో పాటు కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో టిడిపి అధినేత చంద్రబాబు, టిడిపి అధ్యక్షులు అచ్చెన్నాయుడును పలు కేసులో ఇరికించి ఉదంతాలు ఉండడంతో ఆయనకు టికెట్‌ను నిరాకరించినట్లు సమాచారం. రెండు ప్రధాన పార్టీల్లో అవకాశం లేక మంత్రి గుమ్మనూరు బిత్తర చూపులు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నా మంత్రి గుమ్మనూరు సోదరులను ఒక్క మాట మాట్లాడకుండా గుమ్మనంగా ఉండడం ఆసక్తికరంగా ఉంది. మంత్రి గుమ్మనూరు జయరామ్ గత కొన్ని రోజులుగా ఇంట్లోనే ఉన్నట్లు తెలిసింది.

ప్రస్తుతం గుమ్మనూరుకు ప్రత్యామ్నాయంగా మిగిలింది కాంగ్రెస్ పార్టీనే. కర్ణాటకలోని బళ్లారి రూరల్ కాంగ్రెస్ మంత్రిగా నాగేంద్ర ఉన్నారు. ఈ పరిస్థితిలో గుమ్మనూరు కాంగ్రెస్‌లో చేరి రాజకీయ ఉనికి కాపాడుకునే అవకాశం ఉంది.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

ర్యాలీని ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్

రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సూచించారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా 'వాక్ థాన్' ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. భీమాస్ ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. రహదారులు నీడనిచ్చే చెట్లతో మెరిసిపోవాలని, రక్తపు మరకలతో తడిసిపోకూడదని, విజ్ఞతతో వ్యవహరిస్తానని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిశిరదీప్తి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడారు. ప్రాణం ఎంతో విలువైందని, హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిపారు. తగిన వయస్సు, లైసెన్స్ లేకుండా, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. డీఎస్పీ శివ నారాయణస్వామి, ఆర్‌టిఓ నాగేంద్ర, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, సిఐలు తేజ మూర్తి, గోపీనాథ్, మంజునాథ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-ఆలూరు

విరాళం అధిస్తున్న విరుపాక్షి

పట్టణంలోని కోటవీధిలో వెలసిన శ్రీదేవమ్మవ్వ ఆలయ నిర్మాణానికి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ, జడ్‌పిటిసి విరుపాక్షి శనివారం ఆలయ నిర్వాహకులకు రూ.30 వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న అనుభూతి మరెక్కడా లేదన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత కాలం సేవ చేసేందుకు ముందుంటానని తెలిపారు. అంతకుముందు తేరు బజారులో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేవమ్మవ్వ ఆలయ నిర్వాహకులు చిన్న ఈరన్న, ప్రతాప్, ఈరప్ప, బంగ్లా ఈరప్ప, మేకల నీలకంఠ, వడ్డే వన్నూరు, సోమశేఖర్ గౌడ్, మధు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనీలకంఠేశ్వర రథోత్సవం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలో శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా శనివారం రథోత్సవాన్ని అశేష జనవాహిని మధ్య ఊరేగించారు. రథోత్సవానికి ముందు మాచాని కుటుంబకులు ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చారు. గడిగే కుటుంబ సభ్యులు హోమాన్ని పూజారులు నిర్వహించారు. అనంతరం వేలాదిమంది మధ్య రథోత్సవం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, మాజీ ఎంపీ, వైసిపి ఎమ్మిగనూరు అభ్యర్థి బుట్టా రేణుక, సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, వై.ధరణిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ.జయ నాగేశ్వర రెడ్డి, టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కా రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

అశేష జనవాహిని మధ్య నీలకంఠేశ్వర రథోత్సవం

ఇరువురి మధ్య భూ వివాదాలు...

- నాదంటే నాదని వేర్వేరు ప్రకటనలు

- ఒకరిపై ఒకరు విమర్శ

ప్రజాశక్తి - హోళగుంద

ఇరువురి మధ్య భూ వివాదాలు నెలకొని, 'భూమి నాదంటే నాది' అని ఒకరిపైఒకరు విమర్శలు చేసుకున్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హోళగుంద గ్రామానికి చెందిన జె.మహాదేవప్ప కుమారులు మరి బసప్ప, అంబన్న, శివకుమార్‌లు, లద్దె సుమ, పింజరి మౌలాసాబ్‌లు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. హోళగుంద గ్రామం రెవెన్యూ రికార్డులో సర్వే నెంబర్ 511/బి1లో 1.22 ఎకరాల సాగుభూమి 1932 నుంచి తమకు సంబంధించినదేనని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయని, 2013లో రిజిస్ట్రార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులో తమ పొలం తారుమారయిందని మహాదేవప్ప కుమారులు తెలిపారు. గత 30 ఏళ్లుగా ఆ భూమి తమ అత్త మహంకాళి అనుభవించారని, అనంతరం తన పేరు మీద దానవిక్రయం చేశారని, తన కుటుంబ అవసరాల నిమిత్తం ఆ భూమిని పింజరి మౌలా సాబ్‌కు అమ్మానని లద్దె సుమ పేర్కొన్నారు. ఇరువురు రెవెన్యూ కోర్టుకు వెళ్లగా ప్రస్తుతం ఆ భూమి సుమ కుటుంబ సభ్యుల అనుభవంలో ఉన్నందున వారికే చెందుతుందని అధికారులు తెలిపారు. ఏమైనా అభ్యంతరాలుంటే కోర్టుకెళ్లాలని వారి ఆదేశాల్లో పొందుపరిచినట్లు సమాచారం. ఇరువురి భూవివాదంపై తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఆర్ఐ దినోజు కుమార్‌ను వివరణ కోరగా... రికార్డులు మార్పులు, చేర్పులు తాము చేయలేదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిజిటల్ కీ ఓపెన్ చేశామని తెలిపారు. సివిల్ డిస్ట్రిబ్యూట్ కాబట్టి సంపూర్ణమైన న్యాయం జరగని వారు సివిల్ కోర్టుకెళ్లి భూవివాదాలను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.

నేడు మండలంలో విరుపాక్షి పర్యటన

- వైసిపి మండల మాజీ కన్వీనర్ రామాంజినేయులు

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని బనవనూరు, పలుకుర బండ, ములుగుందం, కారుమంచి గ్రామాల్లో వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ విరుపాక్షి ఆదివారం పర్యటించునట్లు వైసిపి మండల మాజీ కన్వీనర్ రామాంజినేయులు తెలిపారు. శనివారం స్థానిక రామతీర్థంలో మండల కన్వీనర్ పెద్దయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేద్దామని తెలిపారు. అధిష్టానం ఆదేశాల మేరకు వైసిపి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కలిసికట్టుగా శ్రమించి వైసిపి ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి విరుపాక్షిని గెలిపించుకుంటామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పని చేస్తామని తెలిపారు. సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, జడ్‌పిటిసి దొరబాబు, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, వైసిపి మండల కోకన్వీనర్ పురుషోత్తం రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు హరికృష్ణ, మండల సచివాలయాల కన్వీనర్ బసవరాజు, సొసైటీ సిఇఒ అశోక్, సొసైటీ మాజీ ఛైర్మన్ కేశవరెడ్డి, గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచి వెంకటేష్, నాయకులు ప్రకాష్, రాజన్న గౌడ్, తిమ్మప్ప, ప్రకాష్, కౌలుట్ల పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామాంజినేయులు

ఇంటి పట్టాలకు పూర్తి భద్రత

- తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇఒఆర్‌డి బాలన్న

ప్రజాశక్తి - చిప్పగిరి

నవరత్నాల్లో భాగంగా ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన ఇంటి పట్టాలకు పూర్తి భద్రత కల్పించేలా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించిందని తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇఒఆర్‌డి బాలన్న తెలిపారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇఒఆర్‌డి బాలన్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిరుపేదలకు అందుబాటులోని సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గుర్తిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. జగనన్న కాలనీలో పట్టాలు పొందిన ప్రతి లబ్ధిదారునీ సంబంధిత అధికారులు కలిసి అవగాహన కల్పించాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ అవకాశాన్ని పట్టాలు పొందిన నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు.

ఇంటి రిజిస్ట్రేషన్ ప్రక్రియపై మాట్లాడుతున్న అధికారులు

క్రైస్తవులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

ప్రజాశక్తి - ఆదోని

క్రైస్తవులను దశాబ్ద కాలంగా రాజకీయ పార్టీలు మోసం చేస్తూనే ఉన్నాయని, ఇప్పటికైనా గళం విప్పకపోతే ఉనికికే ప్రమాదమని క్రైస్తవ సంఘాల నాయకులు తెలిపారు. రాష్ట్రంలోని క్రైస్తవ, మైనార్టీలకు చట్టసభల్లో ప్రాధాన్యత కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ హక్కుల సమితి కన్వీనర్ హవిలాన్ బాబు, కోకన్వీనర్ ఎస్.జయ కాంత్ క్రిస్టియన్ చెప్పారు. శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ప్రేయర్ ఆఫ్ హౌస్ మందిరంలో ఆదోని డివిజన్ క్రైస్తవుల సమావేశం బ్రదర్ బెనర్జీ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత ప్రభుత్వాలు క్రైస్తవ, మైనార్టీ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయించగా, వైసిపి ప్రభుత్వం రూ.40 కోట్లు మాత్రమే కేటాయించి అన్యాయం చేసిందన్నారు. తమకు ప్రాధాన్యత కల్పించడంలో రాజకీయ పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో క్రైస్తవులకు ప్రాధాన్యత కల్పించిన వారికే తమ మద్దతు ఉంటుందన్నారు. ఈనెల 31న కర్నూలులో జరిగే మహా ధర్నాకు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఎసియుసిఎ అధ్యక్షులు కల్వరికొండ ఆనంద్ రాజు, ప్రధాన కార్యదర్శి ఎజ్రా శ్రీధర్, ట్రెజరర్ థామస్, సభ్యులు పాస్టర్స్ ఎమ్మెస్.రావు, ఆల్బర్ట్, సంగటి దేవదానం, లూర్దయ, ఆశీర్వాదం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు శాంత కుమార్, వరదరాజులు, అమర్, ప్రకాష్, పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం...

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎమ్మిగనూరు పట్టణ సిఐ మధుసూదన్ రావు, పట్టణ హెడ్ కానిస్టేబుల్ మద్దిలేటి యాదవ్‌కు ఉత్తమ ప్రతిభ ప్రశంసా పత్రం అందజేశారు. శుక్రవారం ఎస్పీ.కృష్ణకాంత్, కలెక్టర్ సృజన చేతులమీదుగా అవార్డు అందజేశారు. **గోనెగండ్ల** మండలం నుంచి ఒకేసారి ఇద్దరు అధికారులు అవార్డు అందుకున్నారు. ఎస్ఐ ఎం.తిమ్మారెడ్డి ఎస్పీ కృష్ణకాంత్ చేతులమీదుగా ఉత్తమ సేవా పత్రం అందుకోగా, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ బాబు భాస్కర్ కలెక్టర్ సృజన, జెసి నారపురెడ్డి మౌర్య చేతులమీదుగా ఉత్తమ సేవా పత్రాన్ని అందుకున్నారు. ఎస్ఐ తిమ్మారెడ్డి ఉత్తమ సేవా పత్రం తీసుకోవడంపై ఎఎస్ఐలు ఎం.తిమ్మా రెడ్డి, వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ బాబు భాస్కర్ ఉత్తమ సేవా పత్రం అందుకోవడంపై ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఇఒఆర్‌డి నాగేష్, సీనియర్ సహాయకులు రహిమాన్ అభినందనలు తెలిపారు. **నందవరం** ఎంపిడిఒ దశరథ రామయ్య కలెక్టర్, ఎస్పీ చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఆయనకు అవార్డు రావడంతో సోషల్ మీడియాలో మండలం తరపున అభినందనలు వెల్లువెత్తాయి. **కౌతాళం** మండలంలో పని చేస్తున్న అధికారులు ప్రశంసాపత్రం అందుకున్నారు. కౌతాళం కానిస్టేబుల్ బి.వీరాంజనేయులుకు ఉత్తమ సేవకు ప్రశంసాపత్రం లభించింది. తుంగభద్ర దిగువ కాలువ కౌతాళం సెక్షన్ జెఇ రంగస్వామి, ఉపాధి ఎపిఒ జుబేర్ అహ్మద్ ప్రశంసా పత్రం అందుకున్నారు. శనివారం ఆ శాఖ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న గోనెగండ్ల ఎస్ఐ

ప్రశంసాపత్రం అందుకుంటున్న రంగస్వామి

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - కోసిగి

ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శనివారం కోసిగిలో చోటుచేసుకుంది. స్థానికులు, బంధువుల వివరాల మేరకు... కోసిగి గ్రామానికి చెందిన వడ్డే రాముడు (40) రైల్వే ట్రాక్ పక్కన పొలంలో పడి ఉండడాన్ని చూసి అటుగా వెళ్తున్న వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు వెళ్లి చూసేసరికి వడ్డే రాముడు మృతి చెంది పడి ఉన్నారు. మృతుడు బహిర్భూమికి వెళ్లిన సమయంలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య పద్మ (ఉలిగమ్మ), ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

బాధితునికి అవోపా చేయూత

ఆదోని : విద్యుత్ శాఖలో పనిచేస్తూ ప్రమాదశాత్తు రెండు కాళ్లు కోల్పయిన బాధితుడు జయ రాముడుకు అవోపా ఆధ్వర్యంలో వీల్ ఛైర్ అందించి ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కాకుబాళ్ నగేష్ దాతృత్వం చాటుకున్నారు. శనివారం ప్రపంచ ప్రమాద బాధితుల దినోత్సవం సందర్భంగా పంపిణీ చేశారు. ఆదోని పట్టణ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, సమాజ సేవకులు, దాతలు నగేష్ మాట్లాడుతూ... కంటి పరీక్షల శిబిరాలు, ఫర్టిలిటీ క్యాంపులు, వ్యాస్ కూలర్ తదితర మెడికల్ క్యాంపులు నిర్వహించినట్లు తెలిపారు. సెక్రటరీ మిరియాల శ్రీధర్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్న శెట్టి, ముఖ్య సలహాదారులు డైమండ్ రఘు పాల్గొన్నారు.

'రాజకీయ అవకాశాలు కల్పించాలి'

కౌతాళం : మాదిగలకు రాజకీయంగా సమాన అవకాశాలు కల్పించాలని ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు డిమాండ్ చేశారు. శనివారం కౌతాళంలో జై భీమ్ ఆధ్వర్యంలో మాదిగ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా దాసరి సువర్ణ రాజు, జై భీమ్ వ్యవస్థాపకులు అవతారం హాజరయి మాట్లాడారు. ఫిబ్రవరి 8న కడప మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల రాజకీయ సమన్యాయ మహాసభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. సర్పంచి పాల్ దినకర్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఉలిగయ్య, వార్డు సభ్యులు సీమోను, తిమోతి, జైపాల్, అన్నమయ్య, చిన్న, ఈరన్న, వీరేష్, మహాదేవ, అయ్యప్ప, దేవపుత్ర, రంగప్ప, నాగరాజు, రవి, అశోక్, ఏసు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించాలి

- తాలూకా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విట్టా రమేష్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో క్రీడాకారుల సౌకర్యార్థం మినీ స్టేడియం నిర్మించి ప్రోత్సాహకం అందించాలని తాలూకా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, వ్యాపారవేత్త విట్టా రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. పట్టణానికి చెందిన క్రీడాకారిణి సంజన జిల్లా అండర్-17 క్రికెట్ బాలికల జట్టుకు ఎంపికైన సందర్భంగా విట్టా రమేష్ అభినందించారు. శనివారం భీమాస్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈనెల 29 నుంచి మూడు రోజుల పాటు నరసరావు పేటలో జరిగే అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలకు జిల్లా నుంచి సంజన పాల్గొంటున్నట్లు తెలిపారు. సంజన కిడ్డీస్ పాఠశాలలో 9వ తరగతి చదువుకుంటున్నారని చెప్పారు. సంజన ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టులోను స్థానం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదోని నుంచి తమ అసోసియేషన్ ద్వారా 40 మంది క్రీడాకారులు వివిధ స్థానాల్లో ఉన్నారన్నారు. అంజలి శర్వాణి ఇప్పటికే జాతీయ జట్టులో స్థానం పొంది ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పులికొండ వెంకటేష్, కోచ్ బాలాజీ, క్రీడాకారిణి సంజన తండ్రి పంపాపతి పాల్గొన్నారు.

సంజనను అభినందిస్తున్న విట్టా రమేష్

మీనాక్షి నాయుడును కలిసిన శ్రీకాంత్ రెడ్డి

మీనాక్షి నాయుడును కలిసిన శ్రీకాంత్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో టిడిపిని, మీనాక్షి నాయుడును గెలిపించుకుని అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసి కానుకగా ఇస్తామని ఆదోని ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆర్‌సిసి రాష్ట్ర నాయకులు ఎసి.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరిన నేపథ్యంలో శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షి నాయుడు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు. ఇక నుంచి మీనాక్షి నాయుడు అడుగుజాడల్లో నడుస్తానని, టిడిపి పూర్వ వైభవానికి కృషి చేస్తానని తెలిపారు. ముస్లిం, మైనార్టీ నాయకులు ఉమ్మి సలీం పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం కలిసి నడుద్దాం

- రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలు రాజ్యాధికారం కోసం విభేదాలు వీడి కలిసి నడవాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ నాయకులు తెలిపారు. శనివారం స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. వివిధ రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్ కేటాయించకుండా కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని, చైతన్యం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధుల వల్ల నియోజకవర్గ ప్రజలు భయాందోళనలు చెందుతున్నారని, బీసీల్లో ఐక్యత వచ్చిందని, ఇక మీ ఆగడాలను అడ్డుకుంటామని చెప్పారు. బీసీ రౌండ్‌టేబుల్ సమావేశానికి స్థానికంగా స్థలం కేటాయించడానికి నేతలు అడ్డుకున్నారని తెలిపారు. త్వరలో మంత్రాలయంలో లక్ష మందితో విజయభేరి సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. బీసీలు పార్టీలకతీతంగా వర్గ వైషమ్యాలు వీడాలని, బీసీలను బలపరిచిన టిడిపి నుంచి ఎవరికి టికెట్ కేటాయించినా కలిసికట్టుగా పని చేస్తే మంత్రాలయం గడ్డపై బీసీల జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా మాధవరం రామకృష్ణారెడ్డి, బీసీ ఫెడరేషన్, ప్రజా హక్కుల రాష్ట్ర అధ్యక్షులు నవీన్ కుమార్, బీసీ జెఎసి అధ్యక్షులు శ్రీనివాసులు, విశ్రాంత తహశీల్దార్ షేక్షావలీ, దూదేకుల రాష్ట్ర సంఘ అధ్యక్షులు సాయిబాబు మాట్లాడారు. బిజెపి కిసాన్ మోర్చా కర్నూలు అధ్యక్షులు బిఎస్.ఈరన్న, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు దస్తగిరి నాయుడు, బెస్త సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు, రామన్న, బెస్త గోవిందు, మాలపల్లి లక్ష్మన్న, వీరేష్, వగరూరు వీరారెడ్డి, గూడూరు తెలుగు కృష్ణ, ఢణాపురం శేషన్న, హాల్వి బసవరాజు, కత్తి హనుమంతు, నాగరాజు, రామయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

'రా.. కదలి రా'ను జయప్రదం చేయండ

- మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి-ఆలూరు

పత్తికొండ నియోజకవర్గంలో నేడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టే 'రా.. కదలి రా' బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ మంత్రి, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు పల్లె రఘునాథరెడ్డి కోరారు. శనివారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ఒక్క ఛాన్స్' పేరుతో అధికారంలోకి వచ్చిన వైసిపి నాలుగున్నర ఏళ్లలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. వాగ్దానాలను నెరవేర్చకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులను, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను, యువతను, విద్యార్థులను, రైతులను మభ్యపెట్టిందని మండిపడ్డారు. దాడులు, అరెస్టులు, కేసులతో భయభ్రాంతులకు గురి చేసిన వైసిపి ప్రభుత్వానికి పాలించే హక్కు లేదని తెలిపారు. రైతు భరోసా కింద రూ.7 వేలు అప్పుడప్పుడు ఇస్తూ, రైతులకు ఇవ్వాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, పంట నష్టపరిహారం, రైతు పనిముట్లు ఏవీ ఇవ్వలేదని చెప్పారు. నిత్యావసర ధరలు, విద్యుత్, బస్సు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేసి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. రాష్ట్రంలో రాజధాని లేని అమరావతి, నీటి ప్రాజెక్టులు లేని రాష్ట్రాన్ని నాశనం చేసారని తెలిపారు. వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. టిడిపి పరిశీలకులు గంజె నాగరాజు, రఘురెడ్డి, మండల కన్వీనర్ అశోక్ పాల్గొన్నారు. **హోళగుంద :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 28న పత్తికొండలో చేపట్టే 'రా.. కదలిరా' బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని టిడిపి సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద గౌడ్ కోరారు. పత్తికొండ బహిరంగ సభకు కార్యకర్తలు వెళ్లేందుకు 25 వాహనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. టిడిపి, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. టిడిపి నాయకులు బిజె.పంపాపతి, దిడ్డి వెంకటేష్, దిడ్డి నాగప్ప, దిడ్డి మల్లయ్య, దిడ్డి రామాంజిని, సూరన్న, కుడ్లూరు ఈరప్ప, కోనేరు దుర్గయ్య, సింగిరి తిక్కస్వామి, డబ్బే ఎల్లప్ప, గుజరాల్ పీరన్న, చినిగిసాబ్, లాల్ సాబ్ పాల్గొన్నారు. **ఆస్పరి :** వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి, ప్రజా కోర్టులో జగన్మోహన్ రెడ్డికి శిక్ష వేసేందుకు సమయం ఆసన్నమైందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, టిడిపి ఆలూరు మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి తెలిపారు. ఆస్పరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేడు పత్తికొండ నియోజకవర్గంలో జరిగే 'రా.. కదలి రా'కు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు వస్తున్నారని, నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున టిడిపి నాయకులు, జనసేన నాయకులు, నందమూరి అభిమానులు తరలి వచ్చి జయప్రదం చేయలని కోరారు. వైసిపి ప్రభుత్వంలో ప్రజలు విసిగి పోయారని, ఎమ్మెల్యేలను మార్చడం కాదు, ప్రజలే జగన్మోహన్ రెడ్డిని ఓటుతో మారుస్తారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సొసైటీ మాజీ ఛైర్మన్ నౌనేపాటి, నాయకులు కుమారమ్మ, ఈరన్న, వీరేష్, గోవిందు, మహానది పాల్గొన్నారు. **నందవరం :** 'రా... కదలి రా'ను టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జయప్రదం చేయాలని టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్, జడ్‌పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పవతి కోరారు. స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, వచ్చే ఎన్నికల్లో వైసిపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాభివృద్ధి మరిచి అక్రమ కేసులు పెట్టి టిడిపి నాయకులు, టిడిపికి మద్దతు తెలిపే ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. టిడిపి నాయకులు మస్తాన్, వడ్డే గోపాల్, రెహ్మాన్, బోయ వీరేష్, రఫీ, నాగప్ప, పంపయ్య పాల్గొన్నారు.

ఆలూరులో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

నందవరంలో

హోళగుందలో మాట్లాడుతున్న గోవింద గౌడ్

ఆస్పరిలో మాట్లాడుతున్న వైకుంఠం మల్లికార్జున చౌదరి

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE: DHONE.
O.S.No. 113/2023.

Chakali Ramanna @ Ramudu aged about 86 years, S/O Thimmanna, Hindu, R/O H/No. 10-21, Reddy Street, Veldurthy town and Mandal, Kurnool District. ...PLAINTIFF

V/S

1) Chakali Madanna, aged about 70 years S/O late Pedda Yellappa, Hindu, R/O Ramallakota Road, Veldurthy village and Mandal, Kurnool district.
2) Chakali Naganna, aged about 62 years S/O Late Hanumanthu, C/O Chakali Madanna, Hindu, R/O Ramallakota Road, Veldurthy village and Mandal, Kurnool district.
3) Chakali Venkatramudu, aged about 60 years S/O late Karrenna, Hindu, R/O Ramallakota Road, Veldurthy village and Mandal, Kurnool district.
4) Chakali Srinivasulu, aged about 55 Ramallakota Road, Veldurthy village and years S/O late Karrenna, Hindu, R/O Mandal, Kurnool district.

...DEFENDANTS

సమను ప్రకటన

పై దావా నందు Plaintiff Partition suit పై కోర్టు నందు వేసియున్నారు. కావున Defendant No:2 అయినా మీరు పై కోర్టు నందు 27.02.2024వ తారీఖున ఉదయం 10:30 గంటలకు స్వతహాగా కానీ లేక Advocate ద్వారా కానీ హాజరుకావలెను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడం జరుగునని తెల్పడము అయినది.

By Court Order

వాయిదా తేదీ : 27.02.2024

G. Madhusudhana Rao,
Advocate for plaintiff,
Dhone, Nandyla District.

కబడ్డీ విజేతగా రేగడ గూడూరు కలాం జట్టు

ప్రజాశక్తి - వెలుగోడు

ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా వెలుగోడు మండల రేగడ గూడూరు గ్రామానికి చెందిన కబడ్డీ జట్టు నియోజకవర్గం విజేతలుగా నిలిచింది. జట్టుకు శనివారం నాడు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, వెలుగోడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ రెడ్డి అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి చేరుకొని రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించాలని అన్నారు.

జట్టును అభినందిస్తున్న ఎమ్మెల్యే

జగనన్న కాలనీలో మౌలిక వసతులేవి..

- ఇళ్లు పూర్తి చేయాలి ఒత్తిడి

- అవస్థలు పడుతున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి - అవుకు

అవుకు పట్టణంలోని ఎస్సార్ బీసీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న జగనన్న కాలనీలో నేటికీ మౌలిక సదుపాయాలు లేవు. నీరు, రోడ్లు, కరెంటు, సౌకర్యాన్ని కల్పించాలని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరైన లబ్ధిదారులను సంబంధిత అధికారులు ఇండ్లు నిర్మించుకోవాలని పదేపదే చెప్పటంతో లబ్ధిదారులు ఇంటిని నిర్మించు కునేందుకు చురుకుగా పనులను ప్రారంభించారు. అయితే ఇంటిని నిర్మించు కోవాలంటే ముఖ్యంగా నీరు, కరెంట్, రోడ్డు సౌకర్యం ఉంటే ఇంటిని త్వరగా నిర్మించుకునేందుకు వీలవుతుందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇంటి నిర్మాణానికి నీరు లేక అనేక అవస్థలు పడుతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు నీరు లేకపోవడంతో నీటిని ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసి ఇంటిని నిర్మించుకో వడం జరుగుతోందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ విషయాన్ని అధికారు లకు పలుమార్లు వివరించిన కూడా ఏమాత్రం ఫలితం లేదని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. నీటిని కొనుగోలు చేసేందుకే డబ్బులు వృధాగా ఖర్చు అవుతున్నాయని ఎస్సార్ బీసీ కాలనీ పక్కనే నీటి ట్యాంకులు ఉన్నప్పటికీ కూడా జగనన్న కాలనీకి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నీటిని కొనుగోలు చేయాలంటే ఒక్కొక్క ట్యాంకర్ రూ.1200 ఖర్చవుతుందని, ఇప్పటికే ఇంటి నిర్మాణానికి రెండు మూడు ట్యాంకర్లు కొనుగోలు చేయడం జరిగిందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. కాలనీలోకి కొత్తగా విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పా టు చేసినప్పటికీ ఇంకా కరెంటు రావడం లేదని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు జగనన్న కాలనీలో మౌలిక వసతులైన నీరు, కరెంటు, రోడ్లను త్వరగా ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు అధికారులను కోరుతున్నారు.

రూ.40 లక్షలతో నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తాం

- కరీముల్లా, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ.

అవుకు పట్టణంలో ఏర్పాటు కానున్న జగనన్న కాలనీలో రూ.40 లక్షల రూపాయలతో నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తాం. కొన్ని కారణాల వలన ఆలస్యం అవుతోంది. త్వరలోనే టెండర్లను పిలిచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తాం.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి

బిజెపిని రాజకీయ సమాధి చేస్తేనే అభివృద్ధి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

కేంద్రంలో ఉన్న బిజెపిని అధికారంలోకి రాకుండా చేస్తేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సాధ్యం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని డాక్టర్ ఏ. ధనుంజయ మీటింగ్ హాల్ నందు సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న నేటికీ విభజన హామీలు, ప్రత్యేక హోదాపైన హామీని నేటికీ నేరవేర్చకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. తొమ్మిదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన విద్రోహాన్ని ఈ సందర్భంగా ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు పలుహామీలను ఇచ్చిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. ప్రత్యేకహోదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజీ అంటూ మభ్యపెట్టి ప్యాకేజీని కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. విభజన చట్టంలోని హామీలన్నింటిని నామమాత్రంగా అమలుచేసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని తెలిపారు. వెనుక బడిన ప్రాంతాల ప్రత్యేక నిధుల గురించి పట్టించుకోలేదని, అలాగే పోలవరం నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయకుండా రెండు లక్షల మంది పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వరంగ సంస్థ అయిన విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోందని దుయ్యబట్టారు. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా మోడీ ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెడుతూ ప్రైవేటీకరణకు మొగ్గు చూపుతోందని విమర్శించారు. రాష్ట్రంలో పండుగలను ఆసరా చేసుకొనిమత ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన వారిపై దాడులు, అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. సమాఖ్య స్ఫూర్తికి భినంగా రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరుస్తూ రాష్ట్రాల హక్కులను హరించి వేస్తోందని విమర్శించారు. నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. నూతన ఆర్థిక విధానాలను దూకుడుగా అమలుచేస్తూ దేశ సంపదను కార్పోరేట్‌లకు దోచిపెడుతునుదన్నారు. ఇలా రాష్ట్రానికి సంబంధించి ప్రతి అంశంలో మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలో తొమ్మిదేళ్ల వార్షికోత్సవ వేడుకలను జరుపుకునే హక్కు లేదని అన్నారు. రాష్ట్రానికి మోసం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలను జరపాలనుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. రానున్న ఎన్నికలలో బిజెపిని, ఆ పార్టీకి సపోర్ట్ చేసే పార్టీలను ఓడించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, ఎం. నాగేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యులు షేబ, ఏ. రణధీర్, నరసింహ, సుధాకర్, సామాన్న, రత్నమయ్య, నరసింహ నాయక్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట విజయం..

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

అంగన్‌వాడీలు పోరాటంతో విజయం సాధించారు. 42 రోజుల సమ్మె తరువాత ప్రభుత్వం పలు డిమాండ్లకు అంగీకారం తెలిపింది. పలు రూపాల్లో అంగన్వాడీలు చేపట్టిన పోరాటం ఫలించింది. అంగన్వాడీలతో ప్రభుత్వం చర్చలు సఫలం అయ్యాయి. అంగన్వాడీలతో మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి చర్చలు పలు దఫాలుగా చర్చలు జరిపారు. నాలుగో దఫా చర్చలు సఫలం అయ్యాయి. మొత్తం 11 డిమాండ్లలో 10 డిమాండ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ఏడాది నుంచి అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు జీవిత బీమాను వర్తింపు చేస్తోంది. ప్రమాద బీమాగా రూ 2 లక్షలు వర్తింపజేయనున్నారు. అద్దె భవనాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లకు రూ.66.54 కోట్ల నిధులను మంజూరు చేయనున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతకోసం అవసరమైన చీపురులు, బకెట్లు, మగ్గులు, ఫినాయిల్, సబ్బులు, స్టేషనరీ లాంటి అవసరాలను తీర్చడానికి 55,607 సొంత భవనాల నిర్వహణ అనగా గోడల పెయింటింగ్‌లు, చిన్నపాటి మరమ్మతుల కింద 21206 అంగన్వాడి సెంటర్లకు ఒకొక్క కేంద్రానికి రూ.3వేల చొప్పున రూ.6.36 కోట్ల నిధులు విడుదలకు ప్రభుత్వం అంగీకరించింది. అంగన్వాడీ సహాయకులను అంగన్‌వాడీ కార్యకర్తలుగా నియమించేందుకు వయోపరిమితిని 45 సంవత్సరాల నుండి 50 సంవత్సరములకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆంగన్‌వాడీ వర్కర్లకు నెలకు ఒకసారి, అంగన్‌వాడీ హెల్పర్లకు రెండు నెలలకు ఒకసారి టిఎ, డిఎ క్లెయిమ్ చేసుకునేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంగన్‌వాడీ వర్కర్లు మరియు హెల్పర్ల కొనసాగింపుకు గరిష్ట వయో పరిమితిని 62 ఏళ్లుగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 62 ఏళ్ల నిండిన అంగన్‌వాడీ వర్కర్లుకు రూ.1లక్ష, హెల్పర్‌లకు రూ.40 వేలు సర్వీస్ ముగింపు ప్రయోజనాలను అందించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇలా పది డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.

మహిళా ఓటర్లే అధికం : నంద్యాల జిల్లా ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 13 లక్షల 72 వేల 91 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 6 లక్షల 73 వేల 425 మంది, మహిళలు 6 లక్షల 98 వేల 404 మంది, ట్రాం జెండర్స్ 262 మంది ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ప్రకటించారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య 24,979 మంది అధికంగా ఉన్నారు. పాణ్యం నియోజకవర్గలో మొత్తం ఓటర్లు 3,22,494 మంది ఉండగా పురుషులు 1,57,113, మహిళలు 1,65,306, ఇతరులు 75 ఉన్నారు.

అవీ..ఇవీ..అన్నీ.. లెనిన్ శత జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. లెనిన్‌కు ఘన నివాళులు అర్పించారు. సిపిఎం ఆధ్వర్యంలోనూ లెనిన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

పనిచేసే నాయకుడిని ఎన్నుకోండి

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

తెలుగుదేశం నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు పనిచేసే నాయకుడిని ఎన్నుకోండని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శనివారం కొలిమిగుండ్ల మండలం పెద్ద వెంతుర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం ప్రారంభోత్సవానికి బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొనగా వీరికి వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, వైసిపి కో కన్వీనర్ లాయర్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో సాయికృష్ణ, పెద్ద వెంతుర్ల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్ద వెంతుర్ల గ్రామంలో రూ.43 లక్షల 60000తో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాతే పథకాల నగదు బ్యాంకు అకౌంట్లో పడుతున్నాయని అన్నారు. రాబోవు ఎన్నికల్లో దష్టిలో ఉంచుకొని పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. తెలుగుదేశం నాయకులు చెప్పేం మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. పెద్ద వెంతుర్ల గ్రామంలో ఎర్రగుడి చిన్న వెంతుర్ల గ్రామం వరకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు, అలాగే మరిన్నీ అభివృద్ధి పనులకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండారెడ్డి తెరిపిరెడ్డి, యాపర్ల వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ కంబగిరి స్వామి, పేరం నందకిషోర్ రెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, నందిపాడు గురువు రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల విజయోత్సవ సభ

'ప్రజాశక్తి - పాణ్యం

విజయ సంకేతం చూపుతున్న అంగన్వాడీలు

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో తమ న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని 42 రోజులుగా అనేక ఆందోళనలు పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి తమ న్యాయమైన కోరికలను పరిష్కరించిన సందర్భంగా విజయోత్సవ సభ పాణ్యంలో స్థానిక మార్కెట్ యార్డు నందు సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అంగన్వాడీ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు నిర్మల, గోస్పాడు మండల యూనియన్ నాయకురాలు నిర్మలమ్మ, నంద్యాల అర్బన్ ప్రాజెక్ట్ కార్యదర్శి సునీతమ్మ, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వెంకటమ్మ, సిఐటియు మండల నాయకుడు కే భాస్కర్ తదితరులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలి

- మున్సిపల్ చైర్మన్‌కు సిఐటియు వినతి

- నిబంధనల ప్రకారం అమలు చేస్తామని చైర్మన్ హామీ

ప్రజాశక్తి-డోన్

తొలగించిన మున్సిపల్ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించి వెంటనే విధులలోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం, మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌ను కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయనను కలిసి కార్మికుల సమస్యలను చైర్మన్ ష్టికి తెచ్చారు.వారు మాట్లాడుతూ మరణించిన ,రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులు కొంత కాలం పని చేశారని అయితే అర్ధాంతరంగా వారిని తొలగించడంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయని, బకాయి వేతనాలను చెల్లించి వెంటనే వారిని విధులలోకి తీసుకొని ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ లకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని వాటిని సరిచేయించాలన్నారు.సమ్మె కాలపు ఒప్పందంలో భాగంగా 16 రోజుల సమ్మె కాలానికి వేతనం,రూ.21 వేల జీతం, జీవో నెంబర్ 12 ప్రకారం మున్సిపల్ కార్మికులు అందరికీ సంక్రాంతి కానుక కింద రూ.1000, సంక్షేమ పథకాల అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.75000,ఎక్స్గ్రేషియా సహజ మరణానికి 2 లక్షలు, ప్రమాద మరణానికి 7 లక్షలు, దహన సంస్కారాలకు రూ.20,000, పర్మినెంట్ సిబ్బందికి సరెండర్ లీవ్స్ బకాయిలు, ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి స్కిల్డ్,సెమీ స్కిల్డ్ వేతనాలు మొదలగు అంశాలపై సమ్మె సందర్భంగా ఒప్పందం కుదిరిందని వాటిని అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ తొలగించిన కార్మికుల బకాయి వేతనాలను, మరణించిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా రూ. 2 లక్షలు వెంటనే చెల్లించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. తొలగించిన కార్మికులను ప్రాసెస్ పూర్తి అయిన వెంటనే విధులలోకి తీసుకుంటామని, సమ్మె కాలపు ఒప్పందాలపై ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాల ప్రకారం కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు పెద్ద ఎల్లయ్య, నాయకులు రామాంజి, నాగరాజు, సురేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

మేనిఫెస్టోల్లో సీమ అంశాలకు ప్రాధాన్యతనివ్వాలి

- సీమ నిజదర్శన దీక్షలో బొజ్జా దశరథరామిరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల

రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంలో ఆయా రాజకీయ పార్టీల మేనిఫెస్టోలలో తరతరాలుగా నష్టపోతున్న, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అంశాలను చేర్చి ప్రాధాన్యతను ఇవ్వాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం నంద్యాలలోని తాలూకా కార్యాలయం దగ్గర రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో లాయర్ భూమా కృష్ణారెడ్డి అధ్యక్షతన రాయలసీమ నిజదర్శన దీక్ష నిర్వహించారు. బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం కాలం నుండి నేటి వరకు సీమ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని లేదా హైకోర్టు, కృష్ణా నది జలాలలో ప్రముఖ ప్రాధాన్యత, విద్యాసంస్థలు, శాసనసభ స్థానాలలో సమాన నిష్పత్తి తదితర అంశాల అమలుకు రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. పన్నెండు సంవత్సరాల సాగునీటి ఉద్యమ ప్రస్థానంలో సిద్ధేశ్వరం అలుగు శంఖుస్థాపన, కృష్ణా నది యాజమాన్య బోర్డులో వెనుకబడిన ప్రాంతాల అనుమతించిన ప్రాజెక్టుల గుర్తింపు తదితర అనేక ఉద్యమాలకు సీమ ప్రజా సంఘాల పక్షాన పోరాటాలు చేసామని అరెస్టులతో సీమ ఉద్యమం వెనుకడుగు వేయబోదని హెచ్చరించారు. ప్రస్తుత ప్రభుత్వం కెఆర్ఎంబి కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో రాయలసీమ ప్రజా సంఘాల ఆద్వర్యంలో కర్నూలు, అనంతపురం, కడప, తిరుపతి కేంద్రాలలో రాయలసీమ దీక్షా కార్యక్రమం చేపట్టాలని తీర్మానించారు. సీమ సమస్యలపై ఈ ఎన్నికల సమయంలో ప్రజలలోకి తీసుకెళ్ళాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఒపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రాయలసీమ సాంస్కృతిక వేదిక కన్వీనర్ డాక్టర్ అప్పిరెడ్డి హరినాథరెడ్డి, జలసాధన సమితి నాయకులు చైతన్య గంగిరెడ్డి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు మణెమ్మ, కడప రైతు సేవా సమితి నాయకులు రమణ, అనంతపురం జిల్లా రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక భాస్కర్ రెడ్డి, ఆర్‌టిపిపి కార్మిక సంఘం నాయకులు సుబ్బారెడ్డి, కడప జిల్లా న్యాయవాద సంఘం నాయకులు నాగరాజు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కర్నూలు జిల్లా సాగునీటి సాధన సమితి కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆదోని అభివృద్ధి వేదిక అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు రాజశేఖర్, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆత్మకూరు రవీంద్ర నాథ్, ప్రముఖ న్యాయవాది శంకరయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జ దశరథ రామిరెడ్డి

మాట్లాడుతున్న డ్వామా పిడి రామచంద్రారెడ్డి

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి -ప్యాపిలి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం ప్యాపిలి ఎంపిడిఒ ఫజల్ రహిమాన్ అధ్యక్షతన డ్వామా పీడీ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. మండలంలో 2022-23గానూ ఉపాధి హామీ చట్టంతో పాటు పలు సంక్షేమ పథకాల సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలు పంచాయతీలకు చెందిన క్షేత్ర సహాయకులు నిర్వహించిన పనులపై తనిఖీ బందం క్షేత్రస్థాయి పనులపై మండలస్థాయిలో ప్రజా వేదిక సభ నిర్వహించి సామాజిక తనిఖీపై గ్రామాలవారీగా నివేదికలను ప్రజాప్రతినిధుల సమక్షంలో చదివి వినిపించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వివిధ రకాల పనులుగాను రూ.దాదాపు 11కోట్లు పని చేశారు.దాదాపు 16 లక్షలు రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిడిలు శ్రీవిద్య,భాస్కర్ నాయుడు ఎంపిడిఓ ఫజల్ రహిమాన్ ఏపీ ఓలు రమణ, రవీంద్ర టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాల అమలు

- డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణంలోని 15వ వార్డులో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి 'భవిష్యత్తు గ్యారెంటీ' మేనిఫెస్టో ప్రతి ఒక్కరికి వివరించి, 2024లో టిడిపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చెయ్యాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజలను కోరారు. రానున్న ఐదేళ్లలో టిడిపి ప్రకటించిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" లోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి ఎంత ఆదాయం అందబోతుందో ప్రతి ఒక్కరికి వివరించారు. బూత్ ఇంచార్జులు పెద్ద కాంత్, చిన్న కాంత్, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, డోన్ పట్టణ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్ , జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు అజీజ్, డోన్ పట్టణ టిడిపి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సిటీకేబుల్ కిరణ్, యూనిట్ ఇంచార్జ్ గురుస్వామి, యూనిట్ ఇంచార్జ్ వీరాంజి, హనుమంతరెడ్డి, శేఖర్ గౌడ్, బిసి సెల్ కమిటీ నాయకులు నీలం ప్రభాకర్, ఐటిడిపి అధ్యక్షులు మాబుహుసేన్, ఐటిడిపి షాషా, మైనారిటీ కమిటి ప్రధాన కార్యదర్శి అలీబాబా, ఉడుములపాడు నాగేంద్ర, ఐటిడిపి వినయ్ చౌదరి, తెలుగుయువత ఎర్రిస్వామి, మెకానిక్‌బాషా, ఫోటో శ్రీను, డాన్ శ్రీను, ఖాదర్‌బాషా, మంగమూరి అశోక్, వీరాంజి ,గోపాల్, శ్రీధర్, మయూర్ గౌడ్, రామాంజి,టైలర్ నజీర్, రంగస్వామి, కాశీం పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

- డోన్ మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉత్సాహానికి ఎంతో దోహదపడతాయని డోన్ మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. ఆడుదాం ఆంధ్ర డోన్ నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో భాగంగా శనివారం క్రికెట్, కబడ్డీ పోటీలు జరిగాయి. అందులో కబడ్డీ ఆటల పోటీలలో పురుషుల విభాగంలో ప్యాపిలి జట్టు మొదటి స్థానం,డోన్ రెండవ స్థానం,బేతంచెర్ల మూడవ స్థానం నిలిచాయి. అమ్మాయిలలో డోన్ మొదటి స్థానం బేతంచెర్ల రెండవ స్థానం ప్యాపిలి మూడో స్థానంలో నిలిచాయి. ఈ ఆటల పోటీలలో గెలిచిన వారందరికీ సప్తశైల రాజేష్ బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ మునిసిపల్ కమిషనర్ ఆర్ వెంకటరామి రెడ్డి,డోన్ మండల పి ఈటిలు సుధాకర్,నారాయణ, నాగరాజు,లక్ష్మి ప్రభావతి,సుజాత,రెబుక,హుస్సేన్ భాను సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న డోన్ మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

రాష్ట్రంలో జలాశయాల నిర్వహణ శూన్యం

- గౌరు చరితరెడ్డి

ప్రజాశక్తి - పాణ్యం

రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం జలాశయాల నిర్వహణను గాలికి వదిలేసిందని పాణ్యం టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి అన్నారు. గోరుకల్లు జలాశయం నందు కుంగిన మట్టి కట్టను శనివారం వారు పరిశీలించారు. ఆరు పర్యాయాలు శాసన సభ్యునిగా ఎన్నికైన రాంభూపాల్ రెడ్డి ఎన్ని నిధులు తెచ్చి గోరుకల్లును బాగు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే టిడిపి ప్రభుత్వంలో జలాశయ భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరామి రెడ్డి,లాయర్ బాబు, రంగ రమేష్,ఇప్ప సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌరు చరితరెడ్డి

వైసీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

టిడిపిని వీడి వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు టిడిపి నాయకులు చికెన్ రఫితో పాటు 30 కుటుంబాలు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సమక్షంలో శనివారం వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో చేరిన టిడిపి నాయకులు చికెన్ రఫీ, షఫీ, దుబ్బ బాబు, అన్వర్ ఫంక్షర్ బంక్, మన్సూర్, అద్రీన్, అబ్దుల్లా, దాహి రఫీ, నూర్, ఛాంద్, తదితరులు ఉన్నారు. వీరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మన్సూర్, కౌన్సిలర్ హామీద్ మియ్యా, చాంద్ బాష, మైనారిటీ జోనల్ ఇంఛార్జ్ అబూబక్కర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, ఆర్.టి.సి బాబు, కౌన్సిలర్ లు లాలు ప్రసాద్, అల్లూరి క్రిష్ణ,ఉపేంద్ర రెడ్డి, సనా అబ్దుల్లా, వి.ఆర్.శ్రీను, డి.రమేష్,రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి,మార్కెట్ రాజు, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

బాల అకాడమీలో 'ఎరుపు వర్ణము ఆక్టివిటీ'

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలోని బాల అకాడమీ పాఠశాలలో ఎరుపువర్ణం ఆక్టివిటీని శనివారం చిన్నారులు, ఉపాధ్యాయ బృందం ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు ఎరుపువర్ణం దుస్తులు ధరించి, ఎరుపువర్ణపు వస్తువులు, ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా ఎరుపు వర్ణ ఆక్టివిటీని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎంజివి రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ ఎరుపు వర్ణం చారిత్రాత్మకంగా ధైర్యం, త్యాగం, ప్రమాదంలతో ముడిపడి ఉంటుందన్నారు. ఆనందాన్ని, అదృష్టాన్ని సూచిస్తుందని ఆధునిక సర్వేల ప్రకారం ఈ ఎరుపు వర్ణము వేడిని, కార్యాచరణను, అభిరుచిని, కోపం, ప్రేమతో సంబంధం ఉన్నాయని తెలుస్తుందన్నారు. ఇంత విశిష్టత కలిగిన ఎరుపువర్ణం రోజును జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లనే పట్టించుకోరు
సామాన్యునికి సేవలు ఎలా అందుతాయి...?

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మున్సిపాలిటీలో కౌన్సిలర్లకి సేవలు అందకపోతే సామాన్యునికి సేవలు ఎలా అందుతాయని కౌన్సిలర్లు ప్రశ్నించారు. శనివారం మున్సిపల్ కార్యాల యంలో సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. అజెండా అంశాలను మున్సి పాలిటీ అధికారి బాలస్వామి, జిలానీలు చదివి వినిపించారు. మాజీ సైనిక ఉద్యోగులకు ఆస్తి పన్ను మినహించాలని, ఆవుల శివమ్మ మెమోరియల్ పబ్లిక్ పార్క్ నందు నూతనంగా బోరు వేయుటకు లక్ష రూపాయల వ్యయం అవుతుందని సాధారణ మున్సిపల్ నిధులను చెల్లించేందుకు కౌన్సిల్ ఆమోదం కోసం ఉంచడం అయిందని దాని ఆమోదం కొరకు కౌన్సిల్ తీర్మానం ఉంచడం అయ్యిందని తదితర అంశాలపై కౌన్సిల్ ఆమోదం కొరకు వుంచగా వాటిని ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వరాలమ్మ, షేక్ హుస్సేన్ భాష లు పలు అంశాలను సభలో లేవనెత్తారు. పాత బస్టాండ్ సమీపంలోని మున్సిపాలిటీ ట్యాంకుల దగ్గర ఉన్న మున్సిపాలిటీ ఖాళీ స్థలంలో అక్రమంగా వేసుకున్న షెడ్డును ఎందుకు తొలగించలేకపోతున్నారని ప్రశ్నించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ తప్ప ఇతర అధికార సిబ్బంది పలకడం లేదని కౌన్సిలర్లకే సేవలు అందకపోతే సామాన్యునికి సేవలు ఎలా అందుతాయని ప్రశ్నించారు. మున్సిపాలిటీలోని కొన్ని వార్డులలో కాలువలోకే లెట్రిన్ పైపులను పెట్టడం జరిగిందని వాటిని వెంటనే తీసి వేయించాలని డిమాండ్ చేశారు. సొంత ఇంటి ఆవరణంలో చిరు దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారి నుండి గేట్లు వసూలు చేస్తున్నారని ఇది పద్ధతి కాదన్నారు. అందరికీ న్యాయం జరగాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. చివరగా చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి

ఆక్రమిత కట్టడాలను తొలగించే బాధ్యత అధికారులదే అని వాటిని తొలగించడంలో అలసత్వం ఎందుకు వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. నెల నెల కౌన్సిల్ మీటింగ్ పెట్టాలన్న కౌన్సిలర్ల డిమాండ్ సరైనదే అని కానీ అజెండా అధికారులు తయారు చేయాలని వారు తయారు చేయకపోతే మీటింగ్ పెట్టడం సాధ్యం కాదన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ రమేష్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాదం మరియమ్మ, కౌన్సిలర్లు బాలాబ్బి, గురుమూర్తి, సింగం భాగ్యలక్ష్మి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి

- మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని

ప్రజాశక్తి-మహానంది

మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు బుడ్డా రెడ్డి యశస్విని అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశంలో గడచిన మూడు నెలల అభివృద్ధి, పురోగతిపై అధికారులు వివరించారు. మండలంలోని పలు గ్రామాలలోని పలు సమస్యల పై మండల అధికారులతో చర్చించారు. ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్తూ ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశానికి హాజరుకాని వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శివ నాగజ్యోతికి తెలిపారు. గ్రామాలలో డ్రైనేజీ, పారిశుధ్యం, దోమల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వసభ్య సమావేశంలో తెలియజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మహానంది మండలంలోని ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఈసీ రామేశ్వర రెడ్డికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ నుండి ప్రశంస పత్రం అందుకున్నందుకు మండల అధ్యక్షురాలు బుడ్డా రెడ్డి యశస్విని, తహశీల్దార్ జనార్ధన్ శెట్టి, ఎంపిడిఓ శివ నాగజ్యోతి తదితర అధికారులు ఆయనను పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి కెవిఆర్

మాట్లాడుతున్న మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని

మహేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి బి నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ హుస్సేన్ బాషా అన్నారు. శనివారం ఎలక్ట్రిషన్ డే సందర్భంగా ఈశ్వర్ అల్లా ఎలక్ట్రికల్స్ ప్లంబర్ వర్కర్స్ యూనియన్ వారు ఏఈని ముఖ్య అతిథిగా ఆహ్వానించినారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ఇంటికి కొత్తగా వైరింగ్ చేసేటప్పుడు నాణ్యమైన వైర్లు వినియోగించాలని మరియు ఇంటికి ఎర్త్ ఉండాలని సూచించారు. ఆదివారం కూడా విద్యుత్ బిల్లులు స్వీకరిస్తాం: ఈనెల 28న ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్ ఏఈ హుస్సేన్ బాష తెలిపారు. ఆదివారం అయినప్పటికీ విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు కౌంటర్లు యధావిధిగా పనిచేస్తాయని అందువల్ల విద్యుత్ వినియోగదారులు గడువు లోపలే విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించాలన్నారు.

విద్యుత్తు ఏఈని సన్మానిస్తున్న దృశ్యం

టిడిపి నేత మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని టంగుటూరు గ్రామంలో టిడిపి నాయకులు జె శ్రీనివాసులు (25) అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మండలంలోని టంగుటూరు గ్రామంలో టిడిపి నాయకులు శ్రీనివాసులు మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా గ్రామానికి వెళ్లి మతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిసి ఇందిరా

మల్లన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వెంకటజ్యోతిర్మయిప్రతాప్ కుటుంబ సమేతంగా దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగా ఇఒ పెద్దిరాజు ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత ముందుగా స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కూరగాయల మార్కెట్ ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

ప్రారంభోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలో ప్రారంభోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. శనివారం డోన్ పట్టణంలోని పాతబస్టాండ్ నందు 16 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్నటువంటి కూరగాయల మార్కెట్ మున్సిపల్ భవనము, 4కోట్ల 50 లక్షల రూపాయలతో క్లబ్ హౌస్,2కోట్ల రూపాయల తో బుగ్గన శేషారెడ్డి మార్క్,2 కోట్ల 20 లక్షల రూపాయల తో స్విమ్మింగ్ పూల్ చేపట్టినటువంటి నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిచే ప్రారంభోత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలియజేశారు. అలాగే ఉదయం 11 గంటలకు వంద పడకల ఆసుపత్రి దగ్గర భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.

నేడు మందపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని మంగ పల్లి గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ దస్తగిరి రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో గుండె జబ్బులు, షుగర్, బిపి, ఊపిరితిత్తుల వ్యాధులు, గర్భిణులు, తదితర డాక్టర్లు వస్తారని మండలంలోని చికిత్సలు చేయించుకొని ఉచితంగా మందులు తీసుకొని వెళ్లాలని తెలిపారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

వైసిపితో బిసిలకు అన్యాయం : టిడిపి

ప్రజాశక్తి - మిడుతూరు

వైసిపి పార్టీతో బిసిలకు అన్యాయం జరుగుతోందని టిడిపి నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి సభ్యులు మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ జయహో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా ఖాతా రమేష్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా టిడిపి నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి సభ్యులు మాండ్ర శివానందరెడ్డి, బీసీ నాయకులు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీటవేస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత 56 బీసీ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసి వాటికి చైర్మన్ నియమించాలి తప్ప బీసీ కార్పొరేషన్లకు ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. ముఖ్యమంత్రి మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత మాట మార్చాలని బిసి వారిని అనేక రకాలుగా ఆదుకుంటామని చెప్పి బీసీలకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి రుణ సౌకర్యాలు లేకుండా చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అనేక సౌకర్యాలు కల్పించారన్నారు. వచ్చే ఎన్నికలలో వైయస్సార్ ప్రభుత్వాన్ని ఓడించి తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాష్ట్ర సాధికార సభ్యులు మహానంది, తిరుపాలు, రవి నాగేంద్ర, కేశవులు, జలకనూరు, సర్పంచ్ ఎల్లయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండం రమణారెడ్డి, శివానందరెడ్డి, గుండం సర్వోత్తమ రెడ్డి, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఈద్రుశుభాష తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

సేవారత్న పురస్కారాన్ని అందుకున్న బ్రహ్మానంద ఆచార్యుని సన్మానిస్తున్న దృశ్యం

బ్రహ్మానందచారికి భారత సేవా రత్న పురస్కారం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెఎస్ఎస్ బ్రహ్మానందచారికి పొద్దుటూరు పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ అధ్యక్షులు చక్రవర్తి భారత సేవా రత్న పురస్కారం ఇచ్చారు. శనివారం మండలంలోని పలుకూరులో బ్రహ్మానందచారికి భారత సేవా రత్న పురస్కారం వచ్చిన సందర్భాంగా పలుకూరు మిత్ర బృందం బ్రహ్మానంద చారిని అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద ఆచారి మాట్లాడుతూ తనకు పురస్కారం ఇచ్చిన మనం ఫౌండేషన్ అధ్యక్షులు చక్రవర్తికి, తనను అభినందించిన మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని బ్రహ్మానంద చారి తెలిపారు. 23 సంవత్సరాల నుంచి ప్రజల విద్య ఆరోగ్య చైతన్యానికి సంబంధించి 990 సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా చిన్నయ్య, కెఈ వెంకటసుబ్బయ్య గౌడ్, బాల హనుమంతు, రాజు, సుబ్బరాయుడు, చిన్న రాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం మండల కేంద్రములో నంద్యాల కర్నూలు జాతీయ రహదారిపై తిరుమల గిరి వద్ద రోడ్ దాటుతున్న ధనలక్ష్మి(55) కర్నూల్ నుండి నంద్యాల వైపు వెళుతున్న కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కార్యకర్తను పరామర్శించిన అభిరుచి మధు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

మండలంలోని గుంతనాల గ్రామనికి చెందిన ఆనందరావు మోటర్ బైక్ ప్రమాదానికి గురైనారని తెలుసుకొని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభి రుచి మధు శనివారం పరామర్శించారు. అలాగే గ్రామపెద్దలను కలుసుకొని మాట్లాడారు.

పట్టాలిచ్చి మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని బిఆర్ఆర్ నగర్ గుడిసె వాసులకు పట్టాలిచ్చి మౌలిక వసతులు కల్పించాలని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి సిపిఎం బృందం ఆధ్వర్యంలో శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు, సిపిఎం ప్రజాసంఘాల నాయకులు టి గోపాలకృష్ణ, ఫకీర్ సాహెబ్, ఎం కర్ణ, నాగన్న, ఆంజనేయులు, రంగమ్మ, శ్రీనివాసులు, ఓబులేసు, జయరాణి,రత్నమ్మ ,రాము కాలనీ వాసులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్‌లో సర్వే నెంబర్ 589, 590, 595 నెంబర్లలో 250 మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు చెందిన పేదలు గత పది సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివాసం ఉన్నారని కాలనీలో రోడ్లు కరెంటు నీటి సౌకర్యం లేకపోవడం వల్ల అనేకమంది నివాసాలు ఉండలేకపోతున్నారని సిద్ధార్థ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. నివా సం ఉన్న పేదలకు పట్టాలు ఇచ్చి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అందుకు స్పందించిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పట్టాల కోసం అధికారులతో టీం ఏర్పాటు చేసి సర్వే చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఏసేపు, ప్రసాదు, శివ, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం బృందం సభ్యులు

రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రుద్రవరం

నంద్యాల జిల్లా నూతన రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జిల్లా ఎల్లా వత్తుల గ్రామంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రజక సంఘం అధ్యక్షులు ఆలవ కొండ మద్దిలేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ధోబి ఘాట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, కొన్ని గ్రామాలలో దోబీ ఘాట్లు ఉన్న గుడ్డలు ఆరవేసేందుకు స్థలాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని ఇలాంటివి పునరావృతం అయితే సహించేది లేదని ఆయన అన్నారు. అంతేకాకుండా గ్రామాలలో దోబీ ఘాట్లు దురాక్రమనకు గురవుతున్నాయని, ఈ విషయంపై అధికా రులకు తెలియజేస్తే పట్టినట్టు వ్యవహరిస్తున్నారని, ఆయన అన్నారు. ఈ ప్రభుత్వంలో రజకులకు జగనన్న చేయూత అందరికీ అందడం లేదని, కొంతమందికి మాత్రమే అందుతున్నాయని అర్హులైన రజకులు అందరికీ ఈ పథకాన్ని వర్తించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. రజకులకు ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి, వారికి ఇల్లు నిర్మాణం చేపట్టాలని ఆయన తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కార్యదర్శి విశ్వనగర్ రాము, రుద్రవరం మండల నాయకులు వెంకటేశ్వర్లు, కాశన్న, సురేష్, శ్రీను, రమణయ్య, సిరివెళ్ల మండల నాయకులు గుండంపాడు రమణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న నాయకులు

31 లోగా అభ్యంతరాలు తెలపండి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో కొనసాగుతున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం (మిషన్వాత్సల్య)లో ఖాళీల భర్తీ కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడమైనదని,అభ్యర్థుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల్లో అర్హత పొందిన అభ్యర్థులు,అర్హత లేని అభ్యర్థుల వివరాలను జాబితాను రూపొందించినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి నిర్మల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల వివరాలను నంద్యాల్య జిల్లా వెబుసైట్లో అందుబాటులో ఉంచా మన్నారు. అభ్యర్థులు తమ వివరాలను పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 31వ తేదిలోగా తమ కార్యాలయంలో రాత పూర్వకంగా తెలియజేయాలని కోరారు. అభ్యర్థుల సౌకర్యార్థం వివరాలను https: //nandyal.ap.gov.in/ నందు పొందుపరచిన్నట్లు పీడీ శారద ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీశైలం రిజర్వాయర్‌లో చేపలు మృతి

- ఆందోళనలో మత్స్యకార కుటుంబాలు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

మృతి చెందిన చేపలు

శ్రీశైలం రిజర్వాయర్ ముందు భాగంలో పెద్ద బ్రిడ్జి పక్కన ఉన్న తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జలవిత్తు కేంద్రంలో విద్యుత్ ఉత్పాదన ద్వారా నీరు పోవు సొరంగము మార్గము(ఎగ్జిట్) దగ్గర ఊహించని రీతిలో చేపలు మృత్యువాత పడ్డాయి. ప్రతిరోజు యధావిధిగా చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు గమనించి నీటిపై తేలియాడుతూ మృత్యువాత పడ్డ చేపలను చూసి మత్స్యకారులు ఆందోళన చెందారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రంలో ప్రతి సంవత్సరం జనరేటర్లు శుభ్రం చేయు ప్రక్రియలో భాగంగా ఏదో కెమికల్ కలిపినట్లు ఉండవచ్చని వివరించారు. ఏది ఏమైనా చేపల వేటపై ఆధారపడి లింగాలగట్టులో 700 కుటుంబాలు జీవిస్తున్నామని,మరల ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు వచ్చేవరకు సంవత్సరం గాని రెండు సంవత్సరాలు వరకు చేపల వేటకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. అలాగే రిజర్వాయర్లో కుప్పలు తెప్పలుగా నీటిపై తేలియాడుతున్న చేపలను తిన్నాయో గాని నీటి త్రాగాయో గాని పందులు కూడా మృత్యువాత పడ్డాయని అదే నీటిని మనుషులు తాగితే ప్రాణాలకే ప్రమాదం ఉండవచ్చని భయాందోళనలు వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, మత్స్యకార శాఖ అధికారులు, ప్రభుత్వం తగిన న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు.

శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం

R.S. రంగాపురం, బేతంచెర్ల (మం), నంద్యాల జిల్లా.

e- ప్రొక్యూర్ మెంట్, సీల్డు టెండరు కం బహిరంగవేలం ప్రకటన

1). శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించిన తలనీలాలు 09-09-2023 నుండి 29-09-2023 వరకు ప్రోగుచేసి, ఆరబెట్టి నిలువ ఉంచిన తలనీలాలు కొనుగోలు కొరకు తేది: 06-02-2024 ఉ.10-00 గం॥లకు బహిరంగవేలం నిర్వహించబడును.
2). పై దేవస్థానమునకు సంబంధించి తేది: 01-04-2024 నుండి 31-03- 2025 వరకు అవసరమైన మేరకు ప్రొవిజన్స్, పైపులైను సామాను, పూలు & పూలదండలు, ఎలక్ట్రికల్ సామాను, పాలు, ప్రసాదం కవర్లు, పేపర్ రోల్స్ సప్లయి చేయుటకు, అర్హత, ఆసక్తి గల సంస్థల నుండి సీల్డు టెండర్లు ఆహ్వానించడమైనది.
వివరములకు దేవస్థాన కార్యాలయ పనివేళల్లో సంప్రదించగలరు.

ఇట్లు : కార్యనిర్వహణాధికారి మరియు చైర్మన్ & ధర్మకర్తల మండలి

తేది :11-01-2024 సెల్ : 9493300007

2024 మరియు 25 సంవత్సరములకు గాను

రాయలసీమ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ మదర్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో లంబాడి సుగాలి యానాది ఏరుకుల చెంచు ఎస్టి విద్యార్థులకు ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు హాస్టల్‌తో ఉచిత విద్య త్వరపడండి. తీసుకొని రావలసిన సర్టిఫికెట్స్ క్యాస్ట్ మరియు ఇన్కమ్ విద్యార్థి ఆధార్ తల్లి ఆధార్ తండ్రి ఆధార్ విద్యార్థి చదువుతున్న పాఠశాల నుండి స్టడీ సర్టిఫికేట్ బియ్యం కార్డ్ తీసుకొని రావలసి ఉంటుంది.

వివరములకు :
బాలచంద్ర సమత విద్యానికేతన్ టెక్కె నంద్యాల.
సెల్ : 9398837182

జే డీ ఆర్ కు సివిల్ రూల్స్ ఆఫ్ ప్రాక్టీసు
రూలు 242 నోటీసు
మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జుడ్జి వారికోర్టులో
ఇ.ప్. నెం: 27/2023 in ఓ.యస్.నెం:199/2019
గూటూరు శేషఫణి ...డి.హెచ్. ఆర్
యెదిరి
తాళంకి ఆది శేషయ్య అలియాస్ శేఖర్ ...జె.డీ.ఆర్
డిహెచ్ ఆర్:
తాళంకి ఆది శేషయ్య అలియాస్ శేఖర్,
తండ్రి : రామ చంద్రయ్య, హిందూ, వ్యాపారము,
పెండెకంటి నగరు, బనగానపల్లె టౌను,
మరియు మండలము, కర్నూలు జిల్లా.
జే డీ ఆర్ కు సివిల్ రూల్స్ ఆఫ్ ప్రాక్టీసు రూలు 242 నోటీసు
పై అమలు అర్జీలో డిక్రీ దారు ఐన గూటూరు శేషఫని నీ బ్యాంకు డిపాజిట్ మొత్తము జప్తి మరియు సెండ్పర్ కోరి పిటిషను దాఖలు చేసినాడు కావున మీరు 21-02-2024 వ తేదీ న ఉదయం 10-30గం. స్వయముగా గాని వకీలు ద్వారగాని ఏదైన ఆక్షేపణలు వుంటే తెలుపుకోగలరు, లేనిపక్షములో దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి వుత్తరువు మేరకు)
వాయిదా తేదీ : 21-02-2024
సి. శ్రీనివాస మూర్తి
(వాది తరుపు న్యాయవాది)
అడ్వకేట్, బనగానపల్లె,
నంద్యాల జిల్లా. 9885040113